సాక్షి
బాపట్ల
VII
శనివారం । 11 । మే । 2024



కారులో సభా ప్రాంగణానికి వస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అభివాదం చేస్తున్న ప్రజలు



సీఎం వైఎస్ జగన్ చిత్రపటంతో ఓ చిన్నారి ఆనందం



ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార సభకు తరలివచ్చిన అశేష జనసందోహంలో ఓ భాగం

మంగళగిరి జనఝురి

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు పోటెత్తిన జనం
- కిక్కిరిసిన మంగళాద్రి రహదారులు

మంగళగిరి జనసంద్రంగా మారింది. నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు తరలివచ్చారు. జై జగన్ నినాదాలతో మంగళగిరి కొండ దద్దరిల్లింది. గౌతమబుద్ధారోడ్డుతోపాటు పట్టణంలోని రోడ్లన్నీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయాయి. వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడాయి. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లక్ష్మీ నారసింహుని కటాక్షం కూడా లభించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పెత్తందారులపై పోరుకు మేమంతా సిద్ధం అంటూ మంగళగిరి ప్రజలు మద్దతు పలికారు.



మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య





వైఎస్సార్ సీపీ ప్రచార గొడుగులతో యువకులు

- మీ అమ్మాయి లావణ్యకు సీటిచ్చా గెలిపించండి
- మంగళగిరి ప్రజలను కోరిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- జై జగన్ నినాదాల హోరు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మంగళగిరి సిద్ధమేనా అని ప్రశ్నించినప్పుడు సభికుల నుంచి సిద్ధమే అంటూ అనూహ్య స్పందన వచ్చింది. అప్పటి వరకూ ఎండగా ఉన్నా ముఖ్యమంత్రి వచ్చేసరికి మబ్బులు పట్టి వాతావరణం చల్లబడింది. దీనిపై ముఖ్యమంత్రి కూడా స్పందిస్తూ దేవుడి దయతో ఈ రోజు వాతావరణం కూడా చల్లగా ఉందన్నారు. పేదల భవిష్యత్ మారాలి, పేదల తలరాతలు మారాలి. అలా మారాలంటే మీ బిడ్డ వేస్తున్న అడుగులు ఎంత ముఖ్యమో.. ఈ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి కోరారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా, గతంలో చూడని విధంగా నా అక్కచెల్లెమ్మలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడాలని, నా అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం వాళ్లకు రావాలి...అక్కచెల్లెమ్మల కోసం ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, అక్కచెల్లెమ్మల పేరిటే ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ అందులో కడుతున్నవి 22 లక్షల ఇళ్లు.. అక్కచెల్లెమ్మల బాగు కోసం ఇంతగా తపించిన ప్రభుత్వం, ఇన్ని పథకాలు పెట్టిన ప్రభుత్వం గతంలో ఎప్పుడైనా ఉందా? అక్కా జరిగిందా? చెల్లెమ్మా ఎప్పుడైనా జరిగిందా? పెద్దమ్మా జరిగిందా? అని ప్రశ్నించినప్పుడు మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది.

2014లో చంద్రబాబునాయుడు మేనిఫెస్టో పేరుతో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని, ఒక్కో హామీని ప్రస్తావిస్తూ ఇలాంటి వాళ్లను నమ్మొచ్చా? అన్నా నమ్మొచ్చా? చెల్లి నమ్మొచ్చా? అని అడిగినప్పుడు నమ్మం అంటూ సమాధానమిచ్చారు. జగన్‌కు ఎక్కడ ప్రజల్లో మంచి పేరు వస్తుందోనని, ఈర్ష్య పడి అవ్వాతాతలకు మొన్నటి వరకు ఇంటికే వచ్చే పెన్షన్ కూడా రాకుండా చేసిన దౌర్భాగ్యులు వీరు. ఎన్నికల కోడ్ వంకతో పాత పథకాలకు కూడా డబ్బులు వేయనీయకుండా తెలుగుదేశం, కూటమి నేతలు అడ్డు పడుతున్నారని ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు.



సీఎం జగన్‌ను చూసేందుకు తరలివచ్చిన మహిళలు

లావణ్యమ్మ మీలో ఒకరు

- నా చెల్లి లావణ్యమ్మను పరిచయం చేస్తున్నాను. లావణ్యమ్మ మీలో ఒకరు. మంగళగిరి సీటు బీసీలది. వెనుకబడిన వర్గాలది. అలాంటి సీటు గతంలో నేను ఆర్కేకు ఇచ్చాను. ఆర్కేతో నేను ఈ సారి మనం సీటు త్యాగం చేయాలి, ఇక్కడ నుంచి మనం బీసీలను తీసుకుని రావాలని.. ఆర్కేకు ఉన్న సీటు బీసీలకు ఇస్తే.. అక్కడ వాళ్లేం చేస్తున్నారు. బీసీల సీటు కదా.. గెలవడం సులభం అని.. ఏకంగా పెద్దపెద్దవాళ్లు అంతా వచ్చి డబ్బులు మూటలు తీసి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నిస్తున్నారు అని ముఖ్యమంత్రి అన్నారు.
- ఎంపీ అభ్యర్థి రోశయ్యపైన కూడా మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉంచాలని సవినయంగా మీ బిడ్డ రెండు చేతులు జోడించి పేరు, పేరునా ప్రార్థిస్తున్నాడు అంటూ ప్రసంగం ముగించారు. సభ ముగిసే వరకూ ప్రజలు ఆసక్తిగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్నారు.

పథకాలన్నీ కొనసాగాలంటే... ఫ్యాన్‌కే ఓటు వేయాలి

వలంటీర్లు మరలా ఇంటికే రావాలన్నా, అవ్వాతాతల పెన్షన్ మళ్లీ ఇంటికే రావాలన్నా... బటన్లు నొక్కిన పథకాల సొమ్ము మళ్లీ నా అక్కచెల్లెమ్మల ఖాతాలకి రావాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన కొనసాగాలన్నా.. పేదల భవిష్యత్, పేదల తలరాతలు మారాలన్నా, మన పిల్లల చదువులు, బడులు బాగుపడాలన్నా, మన వ్యవసాయం, మన వైద్యం మెరుగుపడాలన్నా... ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కి 175కి 175 ఎమ్మెల్యే స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు ఒక్కటి కూడా తగ్గేందుకే వీలు లేదు. సిద్ధమా? అని ప్రశ్నించారు.



కేరింతలు కొడుతున్న యువతులు

చంద్రబాబు, లోకేష్‌లకు ఓటు అడిగే హక్కు లేదు

- రెండోసారి లోకేష్‌కు పరాభవం తప్పదు
- డబ్బు సంచులతో గెలవలేరు.. లావణ్యను గెలిపించాలి
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: చంద్రబాబు, లోకేష్‌లకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. పట్టణంలోని గౌతమబుద్ధా రోడ్డులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ డబ్బు సంచులతో గెలవాలని చూసినా సాధ్యం కాదని గుర్తించుకోవాలని హితవు పలికారు. మంగళగిరి బీసీ సీటు అని అందుకే అన్ని వర్గాలకు చట్టసభలలో ప్రాధాన్యం కల్పించాలని సీఎం జగనన్న బీసీ మహిళకు సీటు కేటాయిస్తే పేదలపై డబ్బు సంచులతో గెలవచ్చనే ఉద్దేశంతో లోకేష్ పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది పెత్తందార్లుకు పేదలకు జరిగే యుద్ధంలో పేదలదే విజయమని స్పష్టం చేశారు. పెత్తందారులు ఇచ్చే డబ్బులు తీసుకోవాలని అది మన పేదల డబ్బేనన్నారు. బీసీ మహిళ లావణ్యకు నియోజకవర్గ ప్రజలంతా అండగా నిలవాలని ఆకాంక్షించారు. సభకు భారీగా తరలివచ్చిన జనంతోనే లావణ్య విజయం తథ్యమని చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు, ఎమ్మెల్యే ఆర్కే

- ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారు రోశయ్య మాట్లాడుతూ లోకేష్, పెమ్మసానిలు గెలిస్తే ఒకరు హైదరాబాద్‌కు, ఒకరు అమెరికాకు వెళ్తారని, వారిని కలవాలంటే ప్రజలు వీసాలు పాస్‌పోర్టులు తీసుకోవాలా అని నిలదీశారు. పెమ్మసాని అమెరికా నుంచి వందల కోట్లు తీసుకువచ్చి అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య మాట్లాడుతూ సమ సమాజ సంస్కర్త సీఎం జగనన్న అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, మహిళా నాయకురాలు సంకె సునీత, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పారేపల్లి విజయలక్ష్మి, మంగళగిరి పట్టణ, రూరల్, తాడేపల్లి పట్టణ, రూరల్ కన్వీనర్లు ఆకురాతి రాజేష్, మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్రముక్కు వేణుగోపాల్‌రెడ్డి, మున్నంగి వివేకానందరెడ్డి, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మి, దుర్గగుడి సలహాదారు జెక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఈదుల మూడి డేవిడ్ రాజు, దాసరి వీరయ్య, ఈపూరి ఆదామ్, మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి, రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలేటి కృష్ణవేణి, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు మల్లవరపు సుధారాణి, మాజీ మర్కెట్ యార్డు వైస్ చైర్మన్ అన్నపురెడ్డి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

నేడు చిలకలూరిపేటకు సీఎం వైఎస్ జగన్

- ఉదయం 10 గంటలకు బహిరంగసభ
- జననేత రానుండడంతో వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో జోష్
- భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన పోలీసు ఉన్నతాధికారులు

సాక్షి, నరసరావుపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట రానున్నారు. పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే బహిరంగసభలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించనున్నారు. జిల్లాలో క్రోసూరు, మాచర్ల సభలు విజయవంతమైన రీతిలోనే చిలకలూరిపేట సభను సక్సెస్ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు ముఖ్యమంత్రి జిల్లాకు రానుండటంతో వైఎస్సార్ సీపీ అభిమానుల్లో జోష్ రెట్టింపు అయ్యింది.



బహిరంగసభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ బింధుమాదవ్

ఏర్పాట్లను పరిశీలించిన వైఎస్సార్‌సీపీ నేతలు

వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభ ఏర్పాట్లను ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మర్రి రాజశేఖర్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్‌నాయుడులు శుక్రవారం పరిశీలించారు. చీరాల రోడ్డులో కక్కెర దాసయ్య గోడౌన్స్ వద్ద ఏర్పాటు చేసిన సీఎం హెలిప్యాడ్‌ను పరిశీలించారు. తరువాత కళామందిర్ సెంటర్ వద్ద బహిరంగసభ జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు.

భద్రత కట్టుదిట్టం

సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బింధుమాదవ్ సీఎం హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన గ్రౌండ్, బహిరంగ సభ జరిగే ప్రాంతాలను పరిశీలించారు. బారికేడ్లు ఏర్పాటు తదితర విషయాలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి సభ వరకు సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో పటిష్ట బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేయనున్నారు. మెయిన్ రోడ్డుకు ఇరువైపులా భారీ భవంతులను ఇప్పటికే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్పీ పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ రామచంద్రరాజు, డీఎస్పీలు జీఎం గాంధీ, వీఎస్ఎన్ వర్మ, సీఐలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేటి సాయంత్రం 6లోపు ప్రచారాలు నిలపాలి

ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా



బాపట్ల: ఈసీఐ నిబంధనలు అనుసరించి 11న సాయంత్రం 6 గంటల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారాలు పూర్తిగా నిలిపివేయాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. అభ్యర్థుల ప్రచారాలు ముగియడంతోనే బాపట్ల జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులోకి వస్తుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. సైలెంట్ పీరియడ్‌గా ఎన్నికల కమిషన్ ప్రకటించిందన్నారు. స్టార్ క్యాంపెయిన్ వ్యక్తులు శనివారం సాయంత్రం నుంచి ప్రచారాల్లో పాల్గొనరాదన్నారు. 13న సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించడానికి అభ్యర్థులు, ఏజెంట్లకు మాత్రమే అనుమతులు ఉంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు తిరగడానికి మూడు వాహనాలకు మాత్రమే పరిమితి ఉందన్నారు. వాహనాల పాస్‌ల కోసం ముందస్తుగా అనుమతులు పొందాలన్నారు. ఒక వాహనంలో డ్రైవర్ తో కలిపి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందన్నారు. బాపట్ల జిల్లాలోని 70 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. ముఖ్యంగా ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉన్నందున పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు తాగునీటి సౌకర్యం, షామ్యానాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి 12వ తేదీన పోలింగ్ యంత్రాలు, సామాగ్రిని తీసుకుని పోలింగ్ సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్తారన్నారు. పోలింగ్ తదుపరి బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్ రూములలో ఈవీఎంలను భద్రపరుస్తారని చెప్పారు. ఓట్ల లెక్కింపు వరకు వాటికి పటిష్ట భద్రత కల్పిస్తామన్నారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, నోడల్ అధికారి హరికృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, పోటీలోని అభ్యర్థులు, ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల కోసం 1026 వీల్ చైర్లు సిద్ధం

నరసరావుపేట: సాధారణ ఎన్నికల్లో భాగంగా పీడబ్ల్యూడీ (పర్సన్ విత్ డిజయబులిటీ) ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలో 1026 వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో నియోజకవర్గానికి సంబంధించి వీల్‌చైర్ల పంపిణీ ప్రారంభించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వి నాయకం, పీడబ్ల్యూడీ ఓటర్ల నోడల్ అధికారి సునీత, స్వీప్ నోడల్ అధికారి నాగిని, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వీ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను గుర్తించండి

- పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, ఎమ్మెల్సీ తూమాటి
- చినగంజాంలో బాలాజీ భారీ రోడ్ షో
- రోడ్‌షోలో పాల్గొన్న వందలాది మంది కార్యకర్తలు



ప్రచారం రథంపై నుంచి అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



రాజుబంగారుపాలెం ప్రవేశ ద్వారం వద్ద ఆటో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చినగంజాం: రాష్ట్రంలో సంక్షేమ పాలన తిరిగి కొనసాగించాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చినగంజాం మండలంలో శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. మండలంలోని ఐదు గ్రామ పంచాయతీల్లో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని కడవకుదురు, పాతపాడు, పూలవారిపాలెం, సోపిరాల, చినగంజాం, మూలగానివారిపాలెం, శాంతినగర్, కుక్కల వారిపాలెం, రాజుబంగారుపాలెం, అమీన్‌నగర్ మీదుగా పెదగంజాం వరకు రోడ్ షో ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ జగనన్న సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

రోడ్‌షోకు స్వచ్ఛందంగా వచ్చిన జనం : రోడ్‌షోలో మండలంలోని ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. కడవకుదురు గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. తీన్‌మార్, డప్పు వాయిద్యాలతో, బాణసంచా కాలుస్తూ, యువకుల కేరింతల నడుమ, మహిళలు ఆయనకు స్వాగతం పలికారు. చినగంజాం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మత్స్యకారులకు మేలు చేసింది జగన్ మాత్రమే : మత్స్యకార గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా అభ్యర్థి వెంట ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారులకు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేశారని, మత్స్యకార భృతిని రూ.10 వేలు చేయడమే కాక, డీజిల్, పెట్రోలు ధరలపై సబ్సిడీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, సొసైటీ డైరక్టర్ కరణం రామకృష్ణ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, నల్లమోపు పద్మప్రియ సుబ్బారెడ్డి, యల్లావుల తిరుపతిరావు, ఎస్సీ, బీసీ సెల్ కన్వీనర్‌లు పాదర్తి ప్రకాష్ వీవీఆర్ ప్రసాద్, శింగరకొండ, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

వేటపాలెం/చీరాల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక వెలమ వీధిలో వెలమ కమ్యూనిటీ పెద్దలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వెంకటేష్ పాల్గొన్నారు. ముందుగా ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వెలమ సామాజిక వర్గాల ప్రజలుకు ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎటువంటి అవసరం వచ్చిన తనవద్దకు రావచ్చని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు కావలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. అందుకు మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు మద్దులూరి సీతామహాలక్ష్మి, పిల్లారి శెట్టి ప్రసాద్, ఐనాల నరసింహారావు, కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, బండి కల్ల నరేష్, నల్లమల దావీదు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్ సీపీలోకి చేరిక : పట్టణంలోని 3వ వార్డులో 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి శుక్రవారం వైఎస్సార్ సీపీలో చేరారు. మూడో వార్డులోని షేక్ జిలానితో పాటు కాంగ్రెస్ నుంచి వైఎస్సార్ సీపీలో చేరగా వీరికి వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు చేర్చిన వైఎస్సార్ సీపీలోకి చేరడం శుభ పరిణామమన్నారు. నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి, మే 13న జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సూచించారు. కార్యాక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ కె.యానాదిరావు, షేక్ సలామ్, కంకణాల నాని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబద్ధాలకు కేరాఫ్ చంద్రబాబు

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అశోక్‌బాబు



కోనేటిపురం(భట్టిప్రోలు): పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పారదర్శకంగా పాలన అందించార ట, పేదలకు మరింత మంచి జరగాలంటే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం రాత్రి భట్టిప్రోలు మండలం కోనేటిపురంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ సీఎం జగన్‌ను ఓడించడానికి బీజేపీ, టీడీపీ, జనసేన అనైతిక పొత్తు పెట్టుకున్నాయని విమర్శించారు. ప్రజలందరూ ధర్మం వైపు నిలబడి జగన్‌ను మరోసారి సీఎంని చేయాలని కోరారు. చంద్రబాబు అబద్ధాలకు కేరాఫ్ అని అన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాదరెడ్డి (ఎస్పీ రెడ్డి), సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ, పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, వైస్ ఎంపీపీ మల్లోలు ఉషారాణి, వైఎస్సార్ సీపీ నాయకులు పాలాటి హనుమంతరావు, పడమట శ్రీనివాసరావు, మల్లోలు నాగబాబు, పేటేటి కిరణ్, దావూరి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్నకు మరోసారి పట్టం కడదాం



బూదవాడలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



బూదవాడ ఎన్నికల ప్రచారంలో ట్రాక్టర్లతో ర్యాలీ

జే.పంగులూరు: పేదలకు మేలు చేసిన జగనన్నకు మరోసారి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రిగా పట్టం కడదామని అద్దంకి వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బూదవాడ గ్రామంలో శుక్రవారం గ్రామ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న హనిమిరెడ్డికి గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. చిన్న మల్లవరం గ్రామం నుంచి 20పై చిలుకు ట్రాక్టర్లకు జెండాలు కట్టుకుని ర్యాలీగా గ్రామానికి తీసుకు వెళ్లారు. అక్కడ నుంచి గ్రామస్తులు గ్రామంలో పూల వర్షం కురిపిస్తూ, డీజే సౌండ్ల మధ్య గ్రామం అంతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామమంతా పెద్ద ఎత్తున ఆదరించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మీ ఆదరణ చూస్తుంటే ఇది ఎన్నికల ర్యాలీలా లేదని, విజయోత్సవ ర్యాలీలా ఉందన్నారు. మొట్టమొదటి నుంచి పార్టీకి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన తిరిగి మళ్లీ అమలు జరగాలంటే జగన్ మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి గెలిపించుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యాన్ని పేద ప్రజల చెంతకు చేర్చి నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం జగనన్నకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే టీడీపీ నాయకులను నమ్మవద్దన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీళ వెంకట సుబ్బారావు, గ్రామ సర్పంచ్ ఇస్తర్ల మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఒంటరిగా పోటీ చేసే దమ్ము చంద్రబాబుకు లేదు



నగరంలో మాట్లాడుతున్న ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు,రేపల్లె అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్

ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు

నగరం: ఒంటరిగా పోటీ చేసేదమ్ము చంద్రబాబుకు లేదని, పులిహార పార్టీలను కలుపుకుని మోసపూరిత హమీలతో ప్రజల ముందుకు వస్తున్న టీడీపీ కూటమిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను పూర్తిచేసి ధైర్యంగా ప్రజలను ఓటు అడుగుతున్న పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. మండలంలోని నగరం, తాడివాకవారిపాలెం, కమ్మవారిపాలెం, లుక్కావారిపాలెం, పెదమట్లపూడి ఎస్సీకాలనీ, గూడపాటివారిపాలెం, దాసరిపాలెం, మీసాలవారిపాలెం, ఈదుపల్లి గ్రామాల్లో శుక్రవారం రేపల్లె అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్‌తో కలిసి ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను సీఎంజగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి సుపరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని కొనియాడారు. మోసంచేయడం, వెన్నుపోటు రాజకీయాలు చేయడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. 2014 ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చాక హమీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదేనని దుయ్యబట్టారు. 2024లో కూడ కూటమిగా ఏర్పడి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్,బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.రేపల్లె అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించారన్నారు. కుల,మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు అందించారన్నారు. ప్రజలంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరల సీఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.స్థానికంగా ప్రజలందరికి అందుబాటులో ఉన్నానని తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషుబాబు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

బీఎస్ఎఫ్, టీఎస్ఎస్‌పీ కమాండెంట్‌లతో ఎస్పీ సమీక్ష

బాపట్లటౌన్: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాకు చేరిన బీఎస్ఎఫ్, టీఎస్ఎస్‌పీ కమాండెంట్‌లతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 4 బీఎస్ఎఫ్, 3 టీఎస్ఎస్‌పి కంపెనీలను స్ట్రాంగ్ రూమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాలు, ఇతర ప్రదేశాల్లో మొహరించడం జరుగుతుందన్నారు. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటే స్థానిక పోలీస్ అధికారుల సమన్వయంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సాయుధ బలగాల సిబ్బంది స్థానిక పోలీస్ అధికారులతో పాటు స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలలో కూడా విధులు నిర్వహించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున వివిధ పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి అక్రమ మద్యం, నగదు, బహుమతులు, ఇతర వస్తువులను పంచేందుకు ప్రయత్నించే అవకాశం ఉంటుంది కనుక వాటిని కట్టడి చెయ్యడానికి స్థానిక పోలీస్ అధికారులతో పాటు వాహన తనిఖీలు, హోటల్స్, లాడ్జి లు, అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలలో ఎటు వంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టేందుకు 'సమర్థ' మొబైల్ యాప్ రూపొందించడం జరిగిందన్నారు. 'సమర్థ' మొబైల్ యాప్ ను ఇప్పటికే జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది వినియోగిస్తున్నారన్నారు. సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది కూడా ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని వినియోగించాలన్నారు. ఈ యాప్ లో సమస్యాత్మక, సాధారణ పోలింగ్ కేంద్రాల వివరాలు, వాటి లోకేషన్ లు, స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్, రూట్ మొబైల్ పార్టీలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారుల వివరాలు, వారి లొకేషన్ తెలుసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ లు రాజేష్ షెకావత్, బ్రిజ్ కిషోర్ నేగి, ఆర్.కె.భారతి, జీ.డి.సంజీవ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ లు టి.కాళిదాస్, బి.సీతారామ్, ఏమ్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇన్‌ఫార్మర్ అనుమానంతో యువకుడిపై దాడి



బాధితుడు బాలకృష్ణ

మార్టూరు: తన గురించి పోలీసులకు సమాచారం అందచేశాడనే అనుమానంతో ఓ యువకుడిపై మరో యువకుడు అతని స్నేహితులతో కలిసి బీరు బాటిల్‌తో దాడి చేశారు. ఈఘటన మార్టూరులో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు స్థానిక గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో గురువారం రాత్రి పర్చూరు ఎస్ఈబీ అధికారులు అక్రమంగా నిల్వ ఉంచిన 270 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అన్నంరాజు ఈశ్వరసాయికుమార్ పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజుపాలెం గ్రామానికి చెందిన బాలకృష్ణ అనే యువకుడు శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కొణిదెన రోడ్డులో ఓ మద్యం దుకాణం వద్ద ఉండగా నిందితుడు ఈశ్వర సాయికుమార్ తన స్నేహితులు ఐదుగురితో కలిసి మూడు బైకులపై అక్కడికి చేరుకున్నారు. బాలకృష్ణ తన అక్రమ వ్యాపారం గురించి అధికారులకు సమాచారం ఇస్తావా ? అని బీరు బాటిల్‌తో బాలకృష్ణపై దాడి చేసి పారిపోయాడు. తలకు గాయమైన బాలకృష్ణను స్థానికులు మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

- ఎంపీ నందిగం సురేష్
- కర్లపాలెంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కర్లపాలెంలో ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న బాపట్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, పక్కన కోన రఘుపతి

కర్లపాలెం: రాష్ట్రంలో జగనన్నతోనే సంక్షేమ రాజ్యం సాకారమవుతుందని బాపట్ల ఎంపీ ప్రస్తుత పార్లమెంటు అభ్యర్థి నందిగం సురేష్ తెలిపారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలంలో భారీ స్థాయిలో ద్విచక్ర మోటరు వాహనాలు, కార్లతో సత్యవతీపేట నుంచి శీలంవారిపాలెం, పేరలి, చింతాయపాలెం, పేర లి కొత్తపాలెం, ఎంవిరాజుపాలెం, పాతనందాయపాలెం, కొత్త నందాయపాలెం, ఏట్రవారిపాలెం, కర్లపాలెం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లు స్థానిక నాయకులతో కలసి ప్రచార వాహనంపై ర్యాలీలో పర్యటించారు. కర్లపాలెం సెంటర్‌లో జరిగిన ప్రచార సభలో నందిగం సురేష్ మాట్లాడుతూ పేదల పిల్లలు చదువుల ద్వారానే అభివృద్ధి చెందుతారని జగనన్న పాఠశాలలను కార్పొరేట్ స్థాయి పాఠశాలలుగా మార్చడంతో పాటు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని చెప్పారు. కూటమి కుట్రలు తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఎమ్మెల్యే, బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి కోన రఘుపతి తెలిపారు. పేదల పక్షాన నిలిచిన ఒక్క జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించాడనికి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ అన్ని పార్టీలతో కూటమి కట్టి కుట్రలకు తెరతీశారని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మరాజు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, జెసిఎస్ కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు పిట్టు నాగేంద్రరెడ్డి, మాడా సుబ్రమణ్యం, మల్లెల వెంకటేశ్వర్లు, అక్కల శ్రీనివాసరెడ్డి, నాయకులు ఆట్ల నాగేశ్వరరెడ్డి, పెద శ్రీనివాసరెడ్డి, చీరాల సత్యనారాయణరెడ్డి, ఆట్ల అయ్యప్పరెడ్డి, కావూరి శ్రీనివాసరెడ్డి, బుల్లెట్ నాగరాజు, కంకిపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆదుకోవాల్సింది పోయి అణగదొక్కేలా కుట్ర

చిలకలూరిపేట: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని ఆదుకోవాల్సింది పోయి ఉన్న 4శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామంటూ బీజేపీ నేతలు చెప్పడం దారుణమని గుంటూరు జిల్లా జామాయతే ఉలేమా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని వేలూరు రోడ్డులోని అబ్బాస్‌నగర్‌లో జమాయితే ఉలేమా ప్రతినిధులు శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశస్వాతంత్ర్య సాధనలో త్యాగాలు చేసిన మహనీయుల్లో ఈదేశ ముస్లింలు ఉన్నారని, వారికి చేయుత నివ్వాల్సిన కేంద్రం ప్రత్యేకించి అణగదొక్కే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు.

బాపట్ల జిల్లాలో జగన్నినాదం

ఫ్యాన్ స్పీడ్ అదిరింది

- రేపల్లె, చీరాలల్లో అధికార పార్టీ హవా
- అద్దంకి, పర్చూరులోనూ ఇదే పరిస్థితి
- బాపట్ల, వేమూరుల్లో గెలుపు బాట
- వైఎస్.జగన్ ఐదేళ్ల పాలనపై సానుకూలత
- మళ్లీ ఆయన పాలన కోరుకుంటున్న జనం
- సంక్షేమ పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి
- సామాజిక సమీకరణలకు పెద్దపీట
- వైఎస్సార్ సీపీ గెలుపు నల్లేరుపై నడకేనంటున్న పరిశీలకులు

సమర్థపాలన..పేదల ఆర్థికాభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు.. సమన్యాయం కోసం సామాజిక సమీకరణలకు పెద్దపీట.. అన్ని వర్గాలకు పదవులతో పాలనలోనూ ప్రాధాన్యత.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన తీరు ఇది. ఆయన జనరంజక పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా లబ్ధి పొందారు. ఈ ఎన్నికలో సామూహికంగా ఓట్లేసి తిరిగి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనను తెచ్చుకునేందుక సన్నద్ధమయ్యారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీన్ని ప్రతిబింబిస్తుండటంతో ఈ ఎన్నికల్లోనూ అధికార పార్టీ జిల్లాలోని అన్ని స్థానాల్లోనూ విజయదుందుభి మోగించనుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

– సాక్షి ప్రతినిధి, బాపట్ల

పచ్చ స్థానంలో ఫ్యాను జోరు



చీరాల నియోజకవర్గం నుంచి ఈ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమారుడు కరణం వెంకటేశ్ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. టీడీపీ అభ్యర్థిగా ఎం.ఎం. కొండయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆమంచి కృష్ణమోహన్ బరిలో ఉన్నారు. మారిన పరిస్థితులు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల ప్రజారంజక పాలన, బలరాం చరిష్మా, కరణం వెంకటేశ్ నిత్యం జనంలో ఉండటం ఆయన గెలుపునకు దోహదం చేస్తున్నాయి. ఎన్నికల్లో పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అధికార పార్టీకి మద్దతు పలుకుతున్నాయి. టీడీపీ అభ్యర్థి కొండయ్య స్థానికేతరుడు కావడం, అక్కడి ప్రజలకు అందుబాటులో ఉండే పరిస్థితి లేకపోవడం ఆయనకు ప్రతికూలాంశాలు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు నియోజకవర్గంలో చెడ్డ పేరుంది. ముఖ్యంగా వ్యాపార కేంద్రంగా ఉన్న చీరాలలో వ్యాపారులు ఆయనపై వ్యతిరేకతతో ఉన్నారు. టీడీపీకి పడాల్సిన కాపు, పట్టపు ఓట్లను ఆమంచి కొంతమేర చీల్చే అవకాశం ఉండటం వైఎస్సార్‌సీపీకి లాభం చేకూర్చనుంది. దీంతో ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయంగా కనిపిస్తోంది.

రేపల్లెలో గణేశ్ గెలుపు లాంఛనమే..



ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ స్థానిక గౌడ అభ్యర్థి ఈవూరి గణేశ్‌ను పోటీకి దింపింది. టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌ను నిలిపింది. బీసీలు అధికంగా ఉన్న ఈ నియోజకవర్గంలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన ఎన్నికల్లో అధికార పార్టీకి దన్నుగా నిలవనుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు లబ్ధి పొందారు. అధికార పార్టీ గౌడ అభ్యర్థిని నిలపడంతో అత్యధికంగా ఉన్న వారి ఓట్లలో చీలిక రానుంది. 40 వేలున్న ఎస్సీ సామాజికవర్గం ఓట్లతో పాటు మిగిలిన వర్గాల ఓట్లు పార్టీకి గంపగుత్తగా పడనున్నాయి. టీడీపీ అభ్యర్థి అనగాని నియోజకవర్గంలో కాకుండా హైదరాబాద్‌లో ఉంటూ అటు కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండరు. కేవలం ఆయన గౌడ సామాజిక వర్గం కార్యక్రమాలకు మాత్రమే హాజరవుతారన్న పేరుంది. పార్టీ కార్యక్రమాల్ని సైతం రెండవ శ్రేణి కేడర్‌తో చేయిస్తారు. ఈ కారణాలతో ఆయనపై వ్యతిరేకత ఉంది, దీంతో ఈ ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఈవూరి గణేశ్ గెలుపు నల్లేరుపై నడక కానుంది.

పర్చూరులో బాలాజీకే విజయావకాశాలు



పర్చూరు నియోజకవర్గంలో అధికారపార్టీ అభ్యర్థిగా ఎడం బాలాజీ, టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోటీలో ఉన్నారు. అధికంగా ఉన్న దొంగ ఓట్లవల్లే గతంలో టీడీపీ ఈ నియోజకవర్గంలో గెలుపొందిందన్న ప్రచారం ఉంది. ఇటీవల వాటిని అధికారులు తొలగించారు. ఎన్నారై నిధులతో ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఇటీవల పోలీసులు ఆయనపై కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వంలో దేవరపల్లి దళితుల భూముల్ని ఆక్రమించే ప్రయత్నం చేయడంపై నియోజకవర్గంలోని దళితులు ఏలూరిపై ఆగ్రహంతో ఉన్నారు. పైపెచ్చు ఆయనపై సొంత పార్టీలోనే తీవ్ర అసంతృప్తి ఉంది. గడిచిన ఐదేళ్లలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ఇక్కడి ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ తదితర అన్ని వర్గాల పేదలు పెద్దఎత్తున లబ్ధి పొందారు. దీంతో ఈ ఎన్నికల్లో ఇక్కడ ఉన్న ఎస్సీ, కాపు, బీసీ, రెడ్డి ఇతర సామాజికవర్గాల ఓట్లు అధికారపార్టీ అభ్యర్థికి పడనున్నాయి. దొంగ ఓట్ల తొలగింపు కూడా కలిసి రానుండటంతో ఇక్కడ ఎడం బాలాజీ గెలుపు తథ్యం కానుంది.



సామాన్యుడికి రెండో విజయం ఖాయం



బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా రెండవసారి పోటీచేస్తున్న నందిగం సురేష్ ఈ ఎన్నికల్లోనూ విజయ దుంధుభి మోగించనున్నారు. సామాన్యుడైన ఆయన్ను గత ఎన్నికల్లో పోటీలో నిలిపి ఎంపీని చేసిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఎన్నికల బరిలో మరోమారు నిలిపారు. వైఎస్. జగన్ మన్ననలు పొందిన వాడిగా ప్రజలు నందిగం సురేష్‌ను గుర్తించారు. పైగా జగన్ ఐదేళ్ల జనరంజక పాలన సురేష్ విజయానికి దోహదడనుంది. ఇక టీడీపీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన విశ్రాంత ఐపీఎస్ అధికారి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను పోటీలో నిలిపింది. పైగా ఆయన అక్కడ బీజేపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కృష్ణప్రసాద్ స్థానికేతరుడు కావటం ఆయనకు ప్రతికూలాంశం . చంద్రబాబు ఏకపక్షంగా కృష్ణప్రసాద్‌ను ఎంపిక చేయటంతో ఆయన అభ్యర్థిత్వంపై టీడీపీలోనూ వ్యతిరేకత ఉంది. ఇది అధికారపార్టీ అభ్యర్థికి లాభించనుంది. మొత్తంగా నందిగం సురేష్ గెలుపు లాంఛన ప్రాయమే.

అద్దంకిలో టీడీపీ గెలుపునకు బ్రేక్



అద్దంకిలో అధికార పార్టీ అభ్యర్థిగా పానెం చిన్న హనిమిరెడ్డి పోటీలో ఉండగా టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బరిలో నిలిచారు. ఆర్థికంగా బలవంతుడైన టీడీపీ అభ్యర్థి డబ్బు బలంతో నేతలు, ఓటర్లను కొనుగోలు చేసి గత ఎన్నికల్లో నెగ్గాడు. తొలుత వైఎస్సార్‌సీపీ లో ఉన్న గొట్టిపాటి ఎమ్మెల్యేగా గెలిచి పార్టీని వంచించి టీడీపీలో చేరారు. దీంతో ఆయనపై ప్రజల్లోనూ వ్యతిరేకత పెరిగింది. టీడీపీ అధికారంలో ఉండగా తన గ్రానైట్ క్వారీలలో అక్రమ మైనింగ్ చేశారు. దీంతో దాదాపు రూ. 290 కోట్ల మేర ప్రభుత్వం ఫైన్లు వేయగా గొట్టిపాటి కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. ఐదేళ్ల వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రభుత్వ పథకాతో లబ్ధి పొందిన అన్ని వర్గాల ప్రజలు ఈ ఎన్నికల్లో అధికారపార్టీకి దన్నుగా నిలువనున్నారు. అధికార పార్టీ రెడ్డి సామాజికవర్గానికి చెందిన పానెం చిన్న హనిమిరెడ్డిని అభ్యర్థిగా నిలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లు అధికార పార్టీ అభ్యర్థికి పడనున్నాయి.

బాపట్లలో రఘుపతికే మూడోసారి మద్దతు



నియోజకవర్గం నుంచి అధికారపార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కోన రఘుపతి పోటీలో ఉండగా టీడీపీ అభ్యర్థిగా వేగేశన నరేంద్రవర్మ బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ఎస్సీ, రెడ్డి, బీసీ వర్గాలు అధికార పార్టీకి అండగా ఉన్నారు. దీంతో పాటు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి. దీంతో వారికి ఆర్థికంగా మేలు చేకూరింది. అన్నివర్గాలకు సామాజిక న్యాయం అందించారు. బాపట్లను ప్రభుత్వం జిల్లా కేంద్రంగా మార్చడం, రోడ్లు, భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి పట్టణాన్ని అభివృద్ధి చేయడంతో ప్రజలు అధికార పార్టీపై సానుకూలత పెంచుకున్నారు. మరోవైపు టీడీపీ ఇక్కడ కొత్త అభ్యర్థి నరేంద్రవర్మను బరిలో నిలిపింది. ఆయనపై తీవ్ర వ్యతిరేకత ఉంది. పార్టీలో పలువురు వ్యతిరేకిస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికల్లో ప్రజలు మరోమారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి మద్దతుగా నిలువనున్నారు.

వేమూరులో వైఎస్సార్ సీపీదే గెలుపు



నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా వరికూటి అశోక్‌బాబు పోటీలో ఉండగా టీడీపీ అభ్యర్థిగా నక్కా ఆనందబాబు పోటీ చేస్తున్నారు. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన వేమూరులో గత ఎన్నికల్లో అధికార పార్టీ విజయం సాధించింది. వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలు సంక్షేమ పథకాల ద్వారా పెద్దఎత్తున లబ్ధి పొందారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగారు. జగన్ పాలనలో అందరికీ అన్నిరకాల అవకాశాలు దక్కాయి. మరోవైపు టీడీపీ అభ్యర్థి నక్కా ఆనందబాబుపై రేపల్లె, గుంటూరు ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉన్న ఆంధ్ర లూథరన్ ఆస్తుల్ని లీజుపేరుతో కొట్టేశారన్న ఆరోపణలున్నాయి. దీంతో ఆయనపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. పైగా ఆయన గుంటూరులో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండటంలేదు. ఈ కారణాలతో ఈ ఎన్నికల్లో తిరిగి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు వరికూటి అశోక్‌బాబును గెలిపించనున్నారు.

సూపర్ చిన బొంబాయి

- ఐదేళ్లలో అభివృద్ధి పథంలో క్షీరపురి
- పోర్టులు, నేషనల్ హైవేలు
- ప్రతి గడప తొక్కిన సంక్షేమం
- అభివృద్ధిలో చీరాల ముందంజ



వాడరేవు తీరంలో నిర్మించనున్న జెట్టి నమూనా

చీరాల: పేరుకు చిన బొంబాయి అయినప్పటికీ చీరాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. గత పాలకుల నిర్లక్ష్యంతో నాలుగువందల ఏళ్ల చరిత్ర కలిగిన పట్టణంలో ఆశించిన మేరకు అభివృద్ధి జరగలేదు. రోడ్లు సరిగా లేక నడవాలంటేనే నరకం కనిపించేది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగి, కొత్త శోభను సంతరించుకుంది. నియోజకవర్గ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌లు ప్రణాళికాబద్ధంగా, ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధిపై దృష్టి పెట్టారు.

మోడల్ టౌన్‌గా చీరాల పట్టణం

చీరాల నియోజకవర్గంలో చీరాల రూరల్, వేటపాలెం మండలాలు, చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులు ఉన్నాయి. మొత్తం 2,59,000 మంది జనాభా ఉన్నారు. నియోజకవర్గంలో బీసీలు, ఎస్సీలు అధికంగా ఉన్నారు. గడిచిన ఐదేళ్లలో సూమారు రూ.650 కోట్లతో రోడ్లు, ఆర్‌బీకేలు, సచివాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, సీసీరోడ్లు, హెల్త్ క్లీనిక్‌లు, ధాన్యం నిల్వ కేంద్రాలు, పార్కులు, కుందేరు ఆధునీకరణ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, శివారు కాలనీలు, తీరప్రాంత గ్రామాలకు కూడా మంచినీరు అందించేలా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా అంబేడ్కర్ విగ్రహాన్ని కొత్తగా ఏర్పాటు చేసి సుందరీకరణ చేశారు.

హార్బర్‌తో తీరప్రాంతంలో ఆర్థికాభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సాగర్‌మాల ఫేజ్–2లో భాగంగా రూ.417.55 కోట్లతో టెండర్లకు ఆహ్వానించగా మ్యారీటైప్ బోట్ ప్రాజెక్టు ఏజెన్సీ వాడరేవులో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి టెండర్లను దక్కించుకుంది. ప్రస్తుతం 52 ఎకరాలు అవసరం ఉండగా 15.67 ఎకరాల వరకు స్థలాన్ని రెవెన్యూ శాఖ అప్పగించింది. మరో 35.77 ఎకరాలు ప్రతిపాదనలో ఉన్నాయి. మిగిలిన భూమిని కూడా భూసేకరణ ద్వారా తీసుకుని నెలల వ్యవధిలో పనులు పూర్తి చేసేందుకు మత్స్యశాఖ అధికారులు చేపట్టారు. జిల్లాలోని రేపల్లె, నిజాంపట్నం, బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో 76 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. రేపల్లెలోని లంకెన వాలిపల్లిదిబ్బ నుంచి చినగంజాం మండలం ఏటిమొగ వరకు తీరప్రాంతం విస్తరించి ఉంది. హార్బర్‌లో ఒంగోలు, నెల్లూరు, నిజాంపట్నానికి చెందిన బోట్లు వాడరేవు హార్బర్‌కు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. మత్స్యకార మహిళలకు సైతం సమద్ధిగా జీవనోపాధి లభిస్తుంది.

పర్యాటకరంగంలో చీరాలకు ప్రత్యేక స్థానం

చీరాలకు మరో అరుదైన వరం పర్యాటక రంగం. సువిశాలమైన, సుందరమైన, ఆహ్లాదమైన పరిశుభ్రమైన సముద్ర తీర ప్రాంతం ఉంది. నియోజకవర్గంలో 27 కిలోమీటర్లు సముద్ర తీర ప్రాంతం ఉండటం మత్స్యసంపద ఎగుమతుల్లో ఏపీలోనే నాలుగో స్థానంలో నిలిచింది. పర్యాటక రంగంతో పాటు సినిమా షూటింగ్‌లకు అనుకూలంగా మారింది. మినీ గోవాగా ఆధునికమైన వసతులతో రిసార్టులు, విల్లాలు, అతిథి గృహాలు తీరం ఒడ్డున వెలిశాయి. మినీ హార్బర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేసి అభివృద్ధికి మరింత ఊతం ఇచ్చారు. మినీ హార్బర్‌తో ఉద్యోగాలు, రవాణా, వ్యాపారం రంగంలో ముందంజలో నిలిచింది. ప్రతీ ఏడాది రూ.300 కోట్లు విలువైన మత్స్య సంపద బెంగుళూరు, కేరళ, గోవా, హైద్రాబాద్‌లకు ఎగుమతి చేస్తారు.

చీరాల వాడరేవు జిల్లాకే తలమానికం



వాడరేవు జిల్లాకే తలమానికంగా మారుతోంది. రూ.417.55 కోట్లతో నిర్మిస్తున్న హార్బర్‌తో బాపట్ల జిల్లాకు చుట్టుపక్కల ఉన్న నెల్లూరు, ఒంగోలు, కాకినాడ నుంచి వచ్చే మరపడవలు ఇక్కడ ఆగుతాయి. స్థానికంగా ఉన్న మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. నా హయాంలో వాడరేవులో హార్బర్ ఏర్పాటు కావడం అదృష్టంగా భావిస్తున్నాను. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వాడరేవుతో పాటు చీరాల నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది.

– కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్యే


నియోజకవర్గంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ



నియోజకవర్గంలో ఐదేళ్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ ఉంచి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సారథ్యంలో నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయి. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దే.

– కరణం వెంకటేష్, వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి

30 ఏళ్ల సమస్యకు చరమగీతం



కుందేరులో వ్యర్థాల తొలగింపు

పాలకులు ఎందరు మారినా కుందేరు ప్రక్షాళన మాత్రం అతీగతీ లేదు. 30 ఏళ్లుగా మురుగునీటితో చీరాల పట్టణ ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు కూడా అనేక అవస్థలు పడుతున్నారు. కుందేరు ప్రాంతం ఉన్న కోర్టు రోడ్డు, కొత్తపేట, జాండ్రపేట, దేశాయిపేట వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే నరకయాతన. భరించలేని దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడేవారు. కుందేరులో పేరుకుపోయిన మురుగునీరు, తమిళనాడు డెయింగ్ యూనిట్ల నుంచి వచ్చే కలుషిత రసాయనాలతో వచ్చే నీరుతో భూగర్భజలాలు సైతం పూర్తిస్థాయిలో కలుషితం అవుతున్నాయి. నీరు పారుదల లేకపోవడమే అందుకు కారణం. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్‌లు చొరవ తీసుకుని నిధులు రాబట్టడంతో మురుగు సమస్యకు పరిష్కారం దొరికింది. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కింద రూ.12 లక్షలు మంజూరు చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి లాంగ్ స్టిక్ పొక్లెయిన్‌లను తెప్పించి కుందేరులో వ్యర్థాలను తొలగించారు.

అభివృద్ధి పరుగులు

వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అభివృద్ధి పనులతో బాపట్ల అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. విద్యా, వైద్య రంగాలతో పాటు రహదారుల నిర్మాణం జోరుగా సాగుతున్నాయి. బాపట్ల మున్సిపాల్టీలో పర్యాటక కేంద్రమైన సూర్యలంక తీరాన్ని కలిపారు. గతంలో అడవి పంచాయతీ కింద ఉన్న సూర్యలంకలో అభివృద్ధి చేయాలంటే నిధుల కొరత ఉండేది. తాజాగా మున్సిపాల్టీలో చేర్చడం వల్ల అభివృద్ధి విషయంలో పరుగులు తీస్తోంది.



బాపట్ల మున్సిపల్ కార్యాలయం

- రూ.540కోట్లుతో మెడికల్ కళాశాల నిర్మాణం
- రూ.126కోట్లుతో రోడ్ల అభివృద్ధి
- రూ.4కోట్లుతో విద్యుత్‌లైట్లు ఏర్పాటు
- రూ.3కోట్లుతో ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ
- రూ.100కోట్లుతో రెండో సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుకు ప్రతిపాదనలు
- రూ.75కోట్లుతో జిల్లా కేంద్రం అభివృద్ధికి ప్రతిపాదనలు
- అభివృద్ధి దిశగా బాపట్ల మున్సిపాల్టీ



ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన చిన్నపిల్లల వార్డు

బాపట్ల: బాపట్ల మున్సిపాల్టీ ఐదేళ్లలో అభివృద్ధిలో పరుగులు తీసింది. నెక్లెస్ రోడ్లును తలపించేలా రోడ్ల విస్తరణ ఓ వైపు, మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. బాపట్ల మున్సిపాల్టీలో రూ. 1500కోట్లకుపైగా వివిధ పనులు జరిగాయి. వీటితోపాటు శాశ్వత భవనాల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. విద్యాకేంద్రంగా ఉన్న బాపట్ల వైద్యరంగంలో కూడా ముందుకుదూసుకుపోతోంది. రూ.540కోట్లుతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.

రోడ్లు నిర్మాణం ఇలా...

బాపట్ల పట్టణంలో రూ. 126కోట్లతో రోడ్ల విస్తరణ చేపట్టారు. గుంటూరు–బాపట్ల–చీరాల రోడ్డు, రథం బజారు, ఆంజనేయస్వామి దేవాలయం రోడ్డు, రైల్వే స్టేషన్ ఎదురు రోడ్డు, భీమావారిపాలెం రోడ్డుతోపాటు అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టారు. గడపగడపకు మన ప్రభుత్వంతో ప్రతి సచివాలయానికి రూ.20లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు.

వైద్య రంగంలో అభివృద్ధి


: బాపట్ల పట్టణంలో రూ.540కోట్లుతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే 25శాతం పనులు పూర్తయ్యాయి. ఏరియా వైద్యశాల్లో రూ.3కోట్లుతో అత్యాధునిక పనులు చేపట్టారు. వైద్యసేవలు విస్తృతం చేశారు.

విద్యారంగంలో అభివృద్ధి

నాడు–నేడు కింద బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలు, హైస్కూలు అభివృద్ధి చేశారు. దశలవారీగా రూ.5కోట్లుతో పలు పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో పౌష్టికాహారం అందించారు.

పట్టణంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

పట్టణంలో జిల్లాగా కేంద్రంగా ఏర్పాటు చేయకముందు నుంచే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రోడ్ల విస్తరణతో పాటు శివారు ప్రాంతాల్లో లేవుట్లు. నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంది. చక్కటి రోడ్లు నిర్మాణంతో అభివృద్ధికి బీజం పడింది



జీబీసీ రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం వద్ద విశాలంగా ఏర్పాటు చేసిన రోడ్డు

జగనన్నకాలనీతో పట్టణాభివృద్ధి

బాపట్ల పట్టణంలోని మూడువైపుల జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారు. టౌన్‌ను మూడు భాగాలుగా చేసి పేదలకు వారికి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో నివేశన స్థలాలు ఇచ్చారు. ఈమేరకు పట్టణంలో 6వేలమందికి నివేశన స్థలాలు ఇవ్వగా, వాటిలో కూడా 5వేలకుపైగా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. జగనన్నకాలనీలతో పట్టణ పరిమాణం పెరిగింది. ఒక్కప్పుడు మూడు కిలోమీటర్లుగా ఉన్న బాపట్ల ప్రస్తుతం ఏనిమిది కిలోమీటర్లు వరకు విస్తరించింది.